## ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

- సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగం
- మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం
- ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడము
- ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ

5




కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 24 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...



- జాబితాలో ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదు
- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీ దరఖాస్తు చేయండి
- వాటి ఆధారంగానే ఫైనల్ లిస్ట్ విడుదల చేస్తాం
- పేదవాళ్లలో బహు పేద వాళ్ళకి మొదటి ప్రాధాన్యత
- ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షం ఓర్వలేక పోతుంది
- ఇలాగే చేస్తే బీఆర్ఎస్‌కు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా దక్కవ్
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని... ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు.... లేకపోతే రానట్లు కాదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, జల్లెపల్లి, హైదరసాయిపేట, మిగతా 2లో..



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- ఎమ్మెల్సీ తాత మధుసూదన్
- ముదిగొండ మండల గ్రామ సభకు హాజరైన తాతా మధు

4



### విలువ ఆధారిత ఎగుమతులే

## రైతన్నకు శ్రీ రామరక్ష

- రైతు సంఘం సీనియర్ నాయకులు మందడపు సుధాకర్
- దేశం నుంచి 5 వేల కోట్ల డాలర్ల వ్యవసాయ ఎగుమతులు
- 10 వేల కోట్ల డాలర్ల వ్యవసాయ ఎగుమతులు దిశగా భారత్ అడుగులు
- క్షీణిస్తున్న రూపాయి...పెరుగుతున్న డాలర్
- దిగుమతులుపై ప్రభావం... పెరగనున్న ధరలు
- వాల్యూ యాడెడ్ అగ్రి ఎక్స్‌పోర్ట్స్‌తోనే పంటలకు విలువ

3

## ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం...

- మంత్రి పొంగులేటి శీనన్న..
- టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీకి పొంగులేటి అభినందనలు

2



## ఎస్సీ వర్గీకరణ వాస్తవాలపై రౌండ్ టేబుల్ సమావేశం




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఈనెల 25 శనివారం ఉదయం11 గంటలకు అంబేద్కర్ భవన్లో ఎస్సీ వర్గీకరణ వాస్తవాలు మాలలపై అసత్య ప్రచారం తదితర అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని మాల మహానాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం తెలిపారు. ఖమ్మం జడ్పీ సెంటర్లో ని సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో గుంతెటి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు కుల ప్రజా సంఘాల నేతలు మేధావులు న్యాయవాదులు డాక్టర్లు ఉద్యోగ సంఘాల నేతల ను ఆహ్వాని స్తున్నామని ప్రతి ఒక్కరూ పాల్గొని తమ అమూల్య మైన అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ సమావేశ ంలో గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ ఐఎంఎల్ ఏ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్, మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు, కొట్టే సుధాకర్, దాసరి శ్రీనివాస్, బిందె రమేష్, అంబడిపూడి పేతురు, కామా ప్రభాకర్, పంజా నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు బాధితులకు ఎల్ఓసి అందించిన మంత్రి పొంగులేటి





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఇద్దరికీ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్ఓసి లను గురువారం అందజేశారు. ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామానికి చెందిన పీ. భద్రయ్య కి రూ. మూడు లక్షల, కూసుమంచి మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన కే. ఉప్పమ్మకు రూ. రెండున్నర లక్షల ఎల్ఓసిని ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అందించారు.

# గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదు...

(మొదటిపేజీ తరువాయి..)

పడమటి తండా, జోగులపాడు, చంద్రు తండా, మహ్మదపురం తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ తెల్ల కాగితం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోనే కాదు.... రాష్ట్రం అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని



తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శిం చడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు. ఇలాగే చేస్తే రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శీను, మంగీలాల్, కొప్పుల అశోక్, రామసహాయం అరవింద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పోట్ల కిరణ్, జడల నగేష్ గౌడ్, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, ఉన్నం రాజశేఖర్, చీమ్లా తదితరులు ఉన్నారు.

# ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం...

- మంత్రి పొంగులేటి శీనన్న..
- టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీకి పొంగులేటి అభినందనలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ నూతనంగా ఏర్పాటయిన సందర్భంగా ఈ రోజు నూతన కార్యవర్గం రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు అన్నిటిని ఈ ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని ఈ ప్రభుత్వము ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచడానికి ఉద్యోగుల సహకారం అవసరం ఉన్నదని మీకు రావలసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే ఈ ప్రభుత్వం తీరుస్తుందని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం టిఎన్జీవోస్ యూనియన్‌కి ఉంటుందని మీరు త్వరలో ఏర్పాటు చేసే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశం కి తప్పకుండా హాజరై ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటానని పొంగులేటి అన్నారు. నూతన టీఎన్జీవోస్ జిల్లా కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, ట్రెజరర్ వల్లపు వెంకన్న , సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్, కరణ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ విమెన్ లలితకుమారి, జాయింట్ సెక్రటరీ లు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, యాకూబ్ పాషా , జాయింట్ సెక్రటరీ విమెన్ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్ , నెల్లూరి విజయ ఖమ్మం నగర శాఖ








కమిటీ అధ్యక్షులు రమణా యాదవ్, శంకర్, నెల్లూరి రవి, పవన్, ప్రవీణ్ ముఖిత్ ,మన్మధరావు ఖమ్మం రూరల్ యూనిట్ అధ్యక్షులు సైదులు,కార్యదర్శి లింగమూర్తి, రఘునాధపాలెం యూనిట్ అధ్యక్షులు వీరయ్య ,రుక్మారావు, మన్మధరావు, రాజ్ కుమార్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విలువ ఆధారిత ఎగుమతులే రైతన్నకు శ్రీ రామరక్ష



- రైతు సంఘం సీనియర్ నాయకులు మందడపు సుధాకర్
- దేశం నుంచి 5 వేల కోట్ల డాలర్ల వ్యవసాయ ఎగుమతులు
- 10 వేల కోట్ల డాలర్ల వ్యవసాయ ఎగుమతులు దిశగా భారత్ అడుగులు
- క్షీణిస్తున్న రూపాయి...పెరుగుతున్న డాలర్
- దిగుమతులుపై ప్రభావం...
- పెరగనున్న ధరలు
- వాల్యూ యాడెడ్ అగ్రి ఎక్స్‌పోర్ట్స్‌తోనే పంటలకు విలువ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పంటలను యథాతథంగా కాకుండా, ప్రాసెసింగ్ ద్వారా వాటికి విలువ జోడించి ఎగుమతి చేస్తే అన్నదాతల ఆదాయం పెరుగుతుంది. ముడిసరకు కన్నా శుద్ధిచేసి, ఆధునిక పద్ధతుల్లో వండి, ప్యాక్ చేసిన ఆహారానికి ఎక్కువ ధర పలుకుతుంది. నేడు ఇండియా 5,000కోట్ల డాలర్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది. కానీ, అందులో అదనపు విలువ జోడించిన సరకు 15శాతమే ఉంటోంది. అమెరికా, చైనా, నెదర్లాండ్స్, ఇటలీ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బెల్జియం వంటి దేశాల వ్యవసాయ ఎగుమతుల్లో 40శాతం వరకు విలువ జోడించినవే ఉంటున్నాయి. భారత్ 10,000కోట్ల డాలర్ల విలువైన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయాలని లక్షిస్తోంది. అందులో కనీసం 30శాతం విలువ జోడించినవి ఉండేలా చూస్తే... రైతులకు లాభాలు గణనీయంగా పెరుగుతాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల గోధుమ ఎగుమతులు దెబ్బతిన్నాయి.వాతావరణ మార్పుల కారణంగా ఆఫ్రికా దేశాల్లో ఆహార ధాన్యాలకు గిరాకీ పెరగనుంది. కాబట్టి, భారత్ వ్యవసాయ ఎగుమతులను పెంచడానికి పకడ్బందీ ప్రణాళికతో ముందుకుసాగాలి. పొలంలో పండిన పంటను వినియోగదారుడికి చేర్చే క్రమంలో పలు అంచెల్లో విలువ జోడింపు జరుగుతుంది. ఈ కార్యకలాపాలన్నింటినీ కలిపి 'విలువ గొలుసు (వ్యాల్యూ చెయిన్)' అంటారు. ఒక అంచెలో జోడించిన విలువకన్నా పై అంచెలో ఎక్కువ విలువను జోడించాలి. ఇందులో రైతులను పైఅంచెకు తీసుకెళ్లాలి. తెలుగు రాష్ట్రాలు ఇలాంటి విలువ గొలుసులతో స్వదేశీ, విదేశీ మార్కెట్లను కైవసం చేసుకోవచ్చు. ఉదాహరణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మిర్చి, కారం ఉత్పత్తికి ఐటీసీ అభివృద్ధి చేసిన వ్యాల్యూ చెయిన్ ఎగుమతుల వృద్ధికి దోహదపడింది. కానీ, ఇతర పంటల కోసం ఇలాంటి కృషి జరగలేదు. ఉభయ రాష్ట్రాలు వ్యవసాయంలో అగ్రగాములే కాబట్టి, తమకు ఆధిక్యమున్న పంటలకు విలువ గొలుసులను నిర్మించుకోవాలి. వాటి ద్వారా ఎగుమతులను, ఆదాయాలను పెంచుకోవాలి. రాష్ట్రాల వారీగా నిర్దిష్ట పంటల సాగు, ఎగుమతుల వృద్ధికి ఉన్నతస్థాయి నిపుణుల బృందం ఒక నివేదికను సిద్ధం చేసి 2020 జులైలో 15వ ఫైనాన్స్ కమిషన్‌కు సమర్పించింది. అందులోని అంశాలను రెండు తెలుగు రాష్ట్రాలు ఆకళింపు చేసుకోవాలి. 2018లో కేంద్ర వాణిజ్య శాఖ ప్రచురించిన వ్యవసాయ ఎగుమతి విధానాన్ని నిశితంగా అవగాహన చేసుకుని కార్యాచరణకు దిగాలి. తెలుగు రాష్ట్రాలకు అపార అవకాశాలు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యధికంగా ఎగుమతి అవుతున్న వాటిలో మాంసం ఒకటి. ఏటా 10వేల కోట్ల డాలర్లకు పైగా మాంసం ఎగుమతి అవుతుండగా, అందులో 12శాతం వాటాతో అమెరికా అగ్రస్థానంలో నిలుస్తోంది. భారత్ వాటా కేవలం 1.6 శాతమే. ప్రాసెస్ చేసిన చేపలు, రొయ్యలు, ఇతర మత్స్య ఉత్పత్తుల ఎగుమతుల విలువ 9,700కోట్ల డాలర్లు. అందులో 14.5 శాతం వాటా చైనాది కాగా, భారత్ 4.6శాతంతో సరిపెట్టుకుంటోంది. 7,800 కోట్ల పాల ఉత్పత్తుల ఎగుమతుల్లో 14.3శాతం వాటాతో న్యూజిలాండ్‌ది అగ్రస్థానమైతే, భారత్ వాటా కేవలం 0.3శాతమే. 5,200 కోట్ల డాలర్ల విలువైన పండ్లు, కూరగాయల ఎగుమతి మార్కెట్‌లో చైనా 15.6శాతం వాటాతో అగ్రగామిగా ఉంటే, భారత్ వాటా కేవలం 0.9శాతం. 2500కోట్ల డాలర్ల గుడ్లు, కోడి మాంసం ఎగుమతుల్లో అగ్రగామి బ్రెజిల్ వాటా 22శాతమైతే, భారత్ వాటా మరీ కనిష్ఠంగా 0.2శాతం. వీటి ఎగుమతులను ఎన్నో రెట్లు పెంచుకునే అవకాశం మనకు ఉంది. కాబట్టి, తెలుగు రాష్ట్రాలు ఆ దిశగా దృష్టి సారించడం ముఖ్యం.సుదీర్ఘ సముద్ర తీరం కలిగిన ఆంధ్రప్రదేశ్ చేపలు, రొయ్యల ఎగుమతులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవచ్చు. తెలంగాణ నుంచి పెద్దయెత్తున గుడ్లు, కోడి మాంసం ఎగుమతి చేయవచ్చు. పాలు, పాల ఉత్పత్తులు, పండ్లు, కాయగూరలను భారీగా ఎగుమతి చేసుకునే అవకాశాలు రెండు రాష్ట్రాలకూ ఉన్నాయి. మరి ఈ అవకాశాలను అవి అందిపుచ్చుకుంటున్నాయా? అధిక ధర పలకాలంటే...భారత్ బియ్యం, రొయ్యల ఎగుమతికే అంకితమైపోయిందంటే అతిశయోక్తి కాదు. వాతావరణ మార్పులవల్ల నీటికి కొరత ఏర్పడుతోంది. కాబట్టి, నాట్లు అవసరంలేని వరినీ, నిలవనీరు ఉన్నచోట్ల పండించే వరినీ ఎగుమతికి ఉపయోగించుకోవాలి. భారత్ తన వ్యవసాయ ఎగుమతుల్లో 70శాతాన్ని ఇరుగుపొరుగు దేశాలకే చేస్తోంది. అక్కడి నుంచి మనకు మంచి ధర రాదు. ఎక్కువ ధర లభించే అమెరికా, ఐరోపా మార్కెట్లకు కేవలం 30శాతాన్ని మాత్రమే ఎగుమతి చేస్తున్నాం. ఈ మార్కెట్లకు నాణ్యమైన వ్యవసాయ సరకులను ఎగుమతి చేయడం ద్వారా విదేశ మారక ద్రవ్యాన్ని అధికంగా ఆర్జించవచ్చు. ఇప్పటికే మహారాష్ట్ర ఎగుమతి చేస్తున్న ద్రాక్ష పండ్లు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. నాణ్యత, ఉత్పాదకత, బ్రాండ్, చక్కని ప్యాకేజింగ్ వంటి అంశాలకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మహారాష్ట్ర తన ద్రాక్ష ఎగుమతులను పెంచుకొంది. ఇదే పంథాలో బియ్యం, రొయ్యలు, పండ్లు, కూరగాయలు, మాంసం, మసాలా దినుసులు, జీడిపప్పు, వేరుసెనగ, కొబ్బరి, తేనె, అరటి, మామిడి పండ్లు, ముడి పత్తి ఎగుమతులను పెంచుకోవడంపై తెలుగు రాష్ట్రాలు దృష్టి పెట్టాలి. గుడ్లు, ఆర్గానిక్ పంటల ఎగుమతి అవకాశాలనూ అందిపుచ్చుకోవాలి. వ్యవసాయ ఎగుమతుల వృద్ధికి పదేళ్ల ప్రణాళికతో ముందుకు కదలాలి. 2030కల్లా రైతులు, గ్రామీణుల ఆదాయాలను పెంచేందుకు ప్రభుత్వాలు కార్యాచరణతో అడుగులు వేయాలి.

## రాంబాబు మృతికి సంతాపం తెలియజేసిన మాజీ కార్పొరేటర్ రామారావు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

స్థానిక ఖమ్మం నగరంలో 47వ డివిజన్లో వల్లమల్ల రాంబాబు 38 సంవత్సరాలు అనారోగ్యంతో బుధవారం నాడు మృతి చెందటం జరిగింది. బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు రాంబాబు మృతదేహానికి పూలమాలలు వేసి సంతాపాన్ని సానుభూతిని తెలియజేసినారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ, డివిజన్లో ఎవరు చనిపోయిన తనకు తోచినంత సహాయం చేయటం జరుగుతుందని అన్నారు అదేవిధంగా ఈరోజు చనిపోయిన దహన సంస్కరాల కొరకు 5000 రూపాయలను అందజేయడం జరిగిందని తెలియజేసినారు, అతను చనిపోవడం చాలా బాధాకరమని వారి తెలియజేసినారు వారి కుటుంబానికి వారికి సంతాపం సానుభూతిని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వల్లమళ్ల నాగేశ్వరరావుల్ల వల్ల మల్ల తిరపయ్య లేడబోహేన రామారావు గంటసాల గోపాల్ రఫీ రాంశెట్టి మోహన కృష్ణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత తిలక్‌ను కలిసిన మార్కెట్ కమిటీ పాలకమండలి

- అభినందించి, సత్కరించిన యర్రం బాలగంగాధర్ తిలక్







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు తమపై ఉంచిన గురుతర బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ఖమ్మం మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన ఎరగార్ల హనుమంతరావు తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఎ బ్లాక్ అధ్యక్షుడు, 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రంబాలగంగాధర్ తిలక్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, డైరెక్టర్ బోజడ్ల సత్యనారాయణ, డైరెక్టర్ షేక్ లతీఫ్ తదితరులు కలిశారు. చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ లను తిలక్ తన నివాసంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి తీసుకోవాలని చర్యలపై నాయకులు ముచ్చటించుకున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వారి సందర్భంగా ప్రస్తావించుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక కృషిని కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తుమ్మల సేవలను కొనియాడారు. తమను నమ్మి బాధ్యతలు అప్పగించిన తుమ్మల కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సభలో ఎంపికైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఐ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గ్రామ సభల్లో ఎంపికైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పక్కా ఇల్లులు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది ఈరోజు 52 డివిజన్ గ్రామ సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు ఇచ్చిన హామీలన్నీ కూడా పేదలకు ఇవ్వాలని పేద ప్రజలు అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని ప్రభుత్వ పథకాలన్నీ కూడా అందుతాయని ఆశతో ఈరోజు గ్రామ సభల్లో పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నారని ఎంపిక అయ్యారని మీరు అర్రూలని లీస్టులు పెట్టి పేర్లు ప్రకటిస్తున్నారు ఆ పేర్లు ప్రకారంగా కచ్చితంగా పేదలందరికీ పథకాలు అందే విధంగా ఇళ్లస్థలాలు ఇచ్చే విధంగా చర్య చేపట్టాలని చెప్పి సిపిఐ డిమాండ్ చేస్తుంది టూ టౌన్ ఏరియా లో జరిగిన గ్రామసభల్లో సిపిఐ కార్యకర్తలు నాయకులు పాల్గొని ప్రజలకు సహకరించారు దరఖాస్తు సేకరించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి సిపిఐ జిల్లా నాయకులు నూనె శశిధర్ 52 డివిజన్ నాయకులు వి రమణ ఎండి రహిమాన్ 51 డివిజన్ కార్యదర్శి జ్వాల నరసింహారావు 44వ డివిజన్ కార్యదర్శి ఎస్కే చానా డి శేఖర్ తదితరులు ఉన్నారు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అధ్యక్షులు పువ్వాళ్ళ



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో రైతు వేదిక నుంచి నాగులవంచ, బోనకల్ ప్రధాన రహదారి వరకు 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీ.సీ రోడ్డుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరభద్రం, మడుపల్లి భాస్కర్ గౌడ్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు కంచుమర్తి రామకృష్ణ, నారపోగు కొండలరావు, పరస గాని సతీష్ ,చట్టు వెంకటేశ్వర్లు, మజీదు, నాగులవంచ గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ, సిలువేరు సైదులు, కోలేటి నాగేశ్వరరావు, ఏటుకూరి రవి, ఆలస్యం బసవయ్య,సైదా నాయక్, వెచ్చ మంగపతి రావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, ఆలస్యం రవి,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, భైరబోయిన హనుమంతరావు, నన్నక అప్పారావు, భైరు వెంకటేశ్వర్లు, వంకాయలపాటి గోపాల్ రావు, ఆలస్యం శ్రీనివాసరావు, ఆలస్యం శంకర్, గురజాల జయ, ఇమ్మడి కాశయ్య, సామినేని అప్పారావు, నన్నక నాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, నెల్లూరు రమేష్, తన్నీరు నరసింహారావు, కోలేటి వెంకటేశ్వర్లు, రౌతు బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయాలి

- **ఎమ్మెల్సీ తాత మధుసూదన్**
- **ముదిగొండ మండల గ్రామ సభకు హాజరైన తాతా మధు**

**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**





ప్రజా పాలనలో ప్రభుత్వం ఇంటింటా నిర్వహించిన సర్వేలో నిజమైన లబ్ధిదారులను గుర్తించిన వారికి తక్షణమే పథకాలు అందజేయాలని ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ప్రజాపాలనలో నాలుగు ఎజెండాలు పెట్టి నడిపిస్తున్నారని కనీసం వీటినైనా సక్రమంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏదో పని కారణంగా సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా ఇంటి దగ్గర లేని వారిని గుర్తించి వారు దరఖాస్తులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని మండల అధికారులను ఆయన సూచించారు ఇచ్చిన పథకాలపై జిల్లా కలెక్టర్ గారి దృష్టికి మరియు మంత్రులు దృష్టికి తీసుకెళ్తానని అవసరమైతే అవి సాధించేంత వరకు శాసనమండలిలో ప్రజల తరఫున తమ వాణీని వినిపిస్తానని ఆయన అన్నారు. గ్రామసభలో ప్రజలు వివిధ సమస్యలపై ఎమ్మెల్సీ గారికి ్ర మొరపెట్టుకున్నారు కొన్ని దరఖాస్తులపై క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన తాసిల్దార్ ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లారు. ముదిగొండలో భారీగా హాజరైన జనం వివిధ సమస్యలపై గ్రామ సభలో హోరెత్తించారు తాత మధుసూదన్ వెంట మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకటి సీనియర్ నాయకులు బంకా మల్లయ్య బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట ధర్మారావు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె కాజా ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం శంకర్ నాగార్జున కొమ్మూరి రమేష్ పొనుకుల కోటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

- **25న సంగారెడ్డిలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి**
- **సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**




సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర 4వ రాష్ట్ర మహాసభలు జనవరి 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, మహాసభల జయప్రదం కొరకు 25వ తేదీన జరుగు బహిరంగ సభ పోస్టర్లను సిపిఐ (ఎం) వైరా డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ 25వ తేదీన సంగారెడ్డిలో జరుగుతున్న బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలనికోరారు. బహిరంగ సభలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలపై మహాసభలో అనేక అంశాలు చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులు బలపడితేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, పేదలు కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి యువజన హక్కుల కోసం పోరాడుతున్న పార్టీకి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, పార్టీ డివిజన్ నాయకులు మచ్చా మణి, దొంతబోయిన నాగేశ్వరావు, బాణాల శ్రీనివాసరావు, కే.నరేంద్ర, చెరుకుపల్లి కుటుంబరావు, బానోత్ బాలాజీ, తోట నాగేశ్వరావు, కొండబోయిన ఉమా, దొడ్డపనేని కృష్ణార్జునరావు, వజ్జా రామారావు, ఏర్పుల రాములు, బోయినపల్లి శ్రీనివాసరావు, తాతా పద్మ, నూకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల లక్ష్మయ్యకు ఎమ్మెల్సీ తాత మధు నివాళులు



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండలం పరిధిలోని. వెంకటాపురం గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మయ్య మృతి పట్ల ఆయన భౌతిక కాయం వద్ద ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ తదితరులు పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు కొప్పుల లక్ష్మయ్య కుమారుడు కొప్పుల ఎల్లయ్య ఎమ్మెల్సీ శ్రీ తాత మధుసూదన్ గన్ మెన్ గా గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నారు విషయం తెలిసిన వెంటనే ఆయన వెంకటాపురం గ్రామానికి వచ్చి లక్ష్మయ్య మృతదేహం వద్ద పూ దండ ఉంచి నివాళులర్పించారు వారి కుటుంబాన్ని పరామర్శించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు ఎమ్మెల్సీ వెంట గ్రామ మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి బంక మల్లయ్య ధర్మ మీగడ శ్రీనివాస్ గురుమూర్తి కోటేష్, చుంచు విజయ్, మద్దెల విజయ్, చామకురి రాజు, తదితరులు ఉన్నారు.

## సార్ మా తరఫున మీరే పోరాడండి

- **ఎమ్మెల్సీ తాతా మధుకు మహిళల వినతి**
- **మీ కోసం శాసన సభలో గళం విప్పుతానని ఎమ్మెల్సీ హామీ**



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

సార్.. మా ఆవేదన ఆలకించండి.. ఇండ్లు, రేషన్ కార్డులు లేవు జిల్లా కలెక్టర్ తో పాటు శాసన మండలిలోనూ మా గోడును వినిపించండి...అంటూ పలువురు మహిళలు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ కు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ముదిగొండ ప్రజాపాలన గ్రామసభకు హాజరైన ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌కి సభ నుండి కారు వద్దకు వచ్చి తమ గోడును వినిపించుకున్న మహిళలు నిజమైన అర్హుల కోసం జిల్లా ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడతా.. శాసనమండలిలో మీకోసం నా వాణిని వినిపిస్తానని బాధితులకు హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎవరో చేసిన తప్పుకు మమ్మల్ని బాధ్యులు చేయొద్దు

- **సమాజంలో అందరూ సమానులే అందులో మేము ఒక భాగం**
- **మా జీవనోపాధి కోసమే భిక్షాటన చేస్తున్నాం**
- **ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడము**
- **ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం జిల్లా హిజ్రా అసోసియేషన్ అధ్యక్షులు దోమల మేరీ మాట్లాడుతూ మా జీవనోపాధి కోసం భిక్షాటన చేసుకుంటూ జీవించే వ్యక్తులము తప్ప దొంగతనాలకు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి ప్రోత్సహించే వ్యక్తులము కాదు. ఎక్కడ ఏ తప్పు జరిగిన దానికి మమ్మల్ని బాధ్యులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే సమాజంలో మేము తేలికగా, చులకనగా కనిపించే వ్యక్తులము. మమ్మల్ని అర్థం చేసుకుని జీవించమనండి. ఎలాగో కుటుంబాలకు సమాజానికి దూరమై బ్రతుకుతున్నాం. ఇప్పుడే సమాజంలో మేము గుర్తించబడుతున్నాం మా జీవితాలను చీకట్లోకి నెట్టకుండా కాపాడండి అని విలేకరుల సమావేశంలో ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం హిజ్రా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ సోనీ, ఈసీ మెంబర్స్ ఆర్ మాధురి, రూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, పువ్వాళ్ళ, మేకల

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్,కీ. శే చిత్తారు శ్రీహరి,విశ్వనాథ్ ల తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ గారు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి దశదినకర్మ, కార్యక్రమాలలో రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, పాల్గొని కార్యక్రమం ప్రారంభం నుండి చివరి వరకు వచ్చిన అతిథులకు భోజనాది కార్యక్రమాలుస్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మనకు జన్మనిచ్చి ఈ



ప్రపంచంలో వేలు చూపి వెన్ను తట్టి జీవిత పాఠాలు నేర్పి ఈ స్థాయికి తీసుకువచ్చిన కన్న తండ్రి ఋణం తీసుకోవాల్సిన బాధ్యత మనిషి గా పుట్టినందుకు ప్రతి ఒక్కరిపై ఉందని, దానిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం మన సాంప్రదాయమని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మేమున్నామం టూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తారు ఇందుమతి రాష్ట్ర నీటిపారుదల శాఖ సంస్థ చైర్మన్ మువ్వ విజయబాబు డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని స్వర్ణకుమారి ఖమ్మం మార్కెట్ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు, మలీదు వెంకటేశ్వర్లు మలీదు నాగేశ్వరరావు, షేక్ పతే మహమ్మద్ కూరాకుల నాగభూషణం పగడాల నాగరాజు కూరాకుల వల్లరాజు జిల్లా ఓబీసీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, లోడిగ వెంకన్న దుబాకుల శ్రీనివాస్, మేకల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, గుమ్మా రోశయ్య బండారి ప్రభాకర్, పొదిలి సతీష్ గంజి సూర్యనారాయణ, కనక బండి విజయలక్ష్మి పల్లెబోయిన శ్రీనివాస్ యాదవ్, హుస్సేన్, పొదిలి తిరుపతిరావు, మొ రిమేకల కోటయ్య చేతుల నాగేశ్వరరావు తోడేటి లింగరాజు, కన్నెబోయిన రవి వంశీ సప్పిడి వెంకటేశ్వర్లు వా కదాని శ్రీను చందు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తన ఆప్తుడు బత్తినీడికు నివాళులు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ఆప్తుడు స్వర్గీయ బత్తినీడు విష్ణుమూర్తికి ఘనంగా నివాళులర్పించారు.ఆయన అస్వస్థతకు గురై ఆదివారం తెల్లవారుజామున నిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే.విష్ణుమూర్తి పరమ పదించి 5వరోజు అయిన సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు చెరుకూరి శేషగిరిరావు తదితరులతో కలిసి హైదరాబాద్ విజయనగర్ కాలనీలోని ఆయన నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా విష్ణుమూర్తి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,ఆయన కుమారుడు దీపక్, కూతురు ఇందును వారు పరామర్శించారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్‌కు నివాళులు

- **డాక్టర్ శీలం పాపారావు**

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**




3 టౌన్ బోసు బొమ్మ సెంటర్ ఏరియాలో ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు శ్రీ "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ , ఖమ్మం జిల్లా ప్రముఖ వైద్యులు Dr.శీలం పాపారావు మాట్లాడుతూ ఆంగ్లేయుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన గొప్ప జాతీయవాది నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు . ఈ కార్యక్రమంలో 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ , జిల్లా నాయకులు వీరవెల్లి రాజేష్ , బండ్ల రిగాన్ ప్రతాప్ , 1 టౌన్ నాయకులు పాలెపు రాము , త్రీ టౌన్ నాయకులు అంకటి పాపారావు , జంగిలి రమణ , దార్ల శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణం

- **ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకి కారణం?**

**దుమ్ముగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి**





మండల పరిధి చిన్న బండిలో గ్రామానికి చెందిన యువకుడు గురువారం రాత్రి ముసలమడుగు గ్రామ సమీప సీతవాగు కరకట్ట వద్ద చెట్టుకి ఉరి వేసుకుని బలవన్మ రణానికి పాల్పడ్డాడు. ప్రేమ వ్యవహారమే ఈ ఆత్మహత్యకు కారణమని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ఆత్మహత్యకు సంబంధించి స్థానికంగా లభించిన వివరాల ప్రకారం. ముసలిమడుగు గ్రామంలో గురువారం తెల్లవారుజామున సుమారు ఐదున్నర గంటల ప్రాంతంలో స్థానికులు నడక నిమిత్తం సీతవాగుకి సీతమ్మ సాగర్ కోసం నిర్మించిన కర్కట పై నడుస్తుంటారు ఇదే క్రమంలో గురువారం కూడా ఉదయం మసక మసక చీకటి సమయంలో స్థానిక కొందరు వ్యక్తులు నడక కొనసాగిస్తున్నారు. ఈ సమయంలో దట్టంగా పొగ మంచు కూడా అలముకొని ఉంది తెల్లవారి కొంచెం కొంచెం వెలుతురు వస్తున్న సందర్భంలో సీత వాగు ఒడ్డులో ఓ చెట్టుకి గుర్తుతెలియని యువకుడి దేహం వేలాడుతూ కనిపించింది కంగారుపడ్డ ఈ గట్టుపై నడిచే వ్యక్తులు అక్కడ నుంచి పరుగు పరుగున గ్రామానికి వచ్చి గ్రామస్తులకు విషయం తెలిపారు ఈ సమాచారం కోస్తా వాట్సప్ మెసేజ్ లలో క్షణాల్లో ఆ ప్రాంతమంతా వైరల్ అయింది. దీంతో చిన్న బండిలో గ్రామానికి చెందిన కొందరు యువకుడి మృతదేహాన్ని పరిశీలించిచిన్న బండి రేవు గ్రామానికి చెందిన బాధ దేవేందర్ రెడ్డి కుమారుడు బాధ వసంత రెడ్డి, (22 ) గా గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక దుమ్ముగూడెం పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయగా దుమ్ముగూడెం పోలీసులు ఎస్సై వెంకటప్పయ్య కేసు నమోదు చేసి పంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తిగత కారణాలతో ఎలాంటి పని చెయ్యకుండా ఇంటి దగ్గరే వుంటున్నాడన్న విషయంలో వసంత రెడ్డి తల్లిదండ్రులు గతంలో అనేకసార్లు మందలించగా తల్లిదండ్రులు తిడుతున్నారని మన స్తాప%శీ%తో వసంత రెడ్డి గతంలో ఒకసారి బ్లేడ్ తో చేయి చేసుకోవడం , మరోసారి ఎలుకలు పేస్టు మందు తిని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించడం చేసినాడు. ఇలా చేసిన ప్రతిసారి తల్లిదండ్రులు ఇట్టి వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించేవారు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా వసంత రెడ్డిని రాజుపేట లో ఉన్నటువంటి తాతయ్య గారి ఇంటికి పంపి అక్కడే ఉంచగా బుధవారం సాయంత్రం స్వగ్రామం చిన్న బండి రేవుకి వచ్చి బయటికి వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి రాత్రి అయినా ఇంటికి రాకపోవడం వసంత రెడ్డి గతంలో ఆత్మహత్య ప్రయత్నాలు చేయడంతో అట్టి విషయం లో కుటుంబ సభ్యులు కలవరపడి అతని గురించి ఊర్లో చుట్టుపక్కల గ్రామాల్లో వెతికిన ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం ముసలమడుగు గ్రామ సమీపంలో సీత వాగు వద్ద మద్ది చెట్టుకు వసంత రెడ్డి ఉరివేసుకొని చనిపోయి వేలాడుతూ ఉండడం ముసలిమడుగు గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న తల్లిదండ్రులు వ్యక్తిగత కారణాలతో మనస్తాప%శీ%తో మనోవేదనకు గురై క్షణికావేశంలో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడని మృతుడి తండ్రి దేవేందర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా స్థానికంగా ఓ యువతని ఇష్టపడ్డట్లు కులాలు వేరు కావడంతో యువకుని తల్లిదండ్రులు వారి ప్రేమను అంగీకరించక పోవడ ంతో యువతి గత కొంతకాలంగా యువకునికి దూరంగా ఉంటున్నట్లు ప్రతి చిన్న విషయానికి క్షణికా వేషానికి గురయ్యే ఈ యువకుడు యువతి దూరమైందనే మనస్తాపనతోనే ఈ ఆత్మహత్యకు పాల్పడ్డట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు. ముక్కుపచ్చలారని వయసులో క్షణికావేశంతో యువకుడు ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకోవడంతో యువకుని తల్లిదండ్రులు బోరుణ విలపించారు.